సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

ఆనవాళ్లు మార్చడం కాదు..

- ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి
- ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చే వరకూ బీఆర్ఎస్ పోరాటం
- మాజీ ఎమ్మెల్యే టీ రాజయ్య

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 9 : పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో ఉద్యమ నేత కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కుట్రలు చేయడం మానుకుని ప్రజలకిచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య డిమాండ్ చేశారు. ఆదివారం నియోజకవర్గ కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తన తొమ్మిదున్నరేళ్ల పాలనలో సాధించిన అభివృద్ధితోపాటు పాటు దేశంలోనే తెలంగాణకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీల పేర ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి వాటిని మరిచిపోయారని విమర్శించారు. ఆరు నెలల కాంగ్రెస్ పాలనలో అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని రాజయ్య వివరించారు. నేటికీ రైతుల రూ.2 లక్షల పంట రుణాల మాఫీ అమలు కాలేదని, కల్యాణలక్ష్మి పథకంలో లబ్ధిదారుకు రూ.లక్షా 116తో పాటు తులం బంగారం, పేద మహిళలకు నెలకు రూ.2500, రైతుభరోసాలో ఎకరాకు రూ.15 వేలు అమలు చేయడం లేదన్నారు. ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చకుంటే బీఆర్ఎస్ నేతృత్వంలో ఆందోళన చేస్తామని స్పష్టం చేశారు.

మంజూరైన పనులు ప్రారంభించాలి..

కేసీఆర్ పాలనలో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో మంజూరైన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి వెంటనే ప్రారంభించాలని మాజీ ఎమ్మెల్యే రాజయ్య డిమాండ్ చేశారు. స్టేషన్‌ఘన్‌పూర్‌ను మున్సిపాలిటిగా మార్చడంతో పాటు 100 పడకల ఆసుపత్రి నిర్మాణం, స్టేషన్ ఘన్‌పూర్‌కు మంజూరైన సైనిక్ స్కూల్ పనులు ప్రారంభించాలన్నారు. బీఆర్ఎస్ పాలనలో ఎండా కాలంలోనూ దేవాదుల రిజర్వాయర్లు జలకళతో ఉండేవని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక నీరులేక వెలవెల బోతున్నాయన్నారు. లెదర్‌పార్క్, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు కర్మాగారం, గిరిజన విశ్వవిద్యాయం, మెడికల్ కళాశాల పనులను ప్రారంభించేలా కృషి చేయాలని వరంగల్ ఎంపీగా ఎన్నికైన కడియం కావ్యను ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ తాటికొండ సురేశ్‌కుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ చందర్‌రెడ్డి, నాయకులు రాజన్‌బాబు, మాతంగి దేవయ్య, ఆకారపు అశోక్, చింత శ్రీను, మారపల్లి ప్రసాద్, గుండె మల్లేశ్, చిట్టిబాబు, తాటికొండ అనిల్ పాల్గొన్నారు.

పత్రికా రంగానికి దిక్సూచి రామోజీరావు

రామోజీరావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పాత్రికేయులు

రఘునాథపల్లి, జూన్ 9 : తెలుగు రాష్ట్రాల్లో పత్రికా రంగాన్ని విస్తరింప చేయడంలో ఈనాడు గ్రూపు అధినేత, అక్షర యోధుడు రామోజీరావు అని పలువురు పేర్కొన్నారు. రామోజీరావు మృతి జర్నలిజానికి తీరని లోటని తెలిపారు. మండల కేంద్రంలోని పాత్రికేయులు ఆదివారం రామోజీరావు చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఆకుల మహేశ్ మాట్లాడుతూ ఎంత ఎదిగినా ఒదిగి ఉంటూ అందరి మన్ననలు పొందిన అక్షర యోధుడు రామోజీరావు అని కొనియాడారు. వారి జీవితాన్ని ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, ప్రెస్‌క్లబ్ కార్యదర్శి కందుల అనిల్, కోశాధికారి కొన్నె సతీశ్, సభ్యులు బొల్లం రంజిత్, నాసగోని శ్రీనివాస్, మోదుగు శ్రీనివాస్, విజయభాస్కర్‌రెడ్డి, రాసమల్ల మల్లేశ్ పాల్గొన్నారు.

కేయూ మెస్‌లో ఆందోళన

హనుమకొండ చౌరస్తా, జూన్ 9 : కేయూ హాస్టల్‌లో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. హాస్టల్ మెస్‌లో ఖాళీ గిన్నెలతో యూనివర్సిటీ రిజిస్ట్రార్, హాస్టల్ డైరెక్టర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ మాట్లాడుతూ.. హాస్టల్ విద్యార్థులకు చాలీచాలని భోజనం పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం హాస్టల్‌లో సగం మంది విద్యార్థులు మాత్రమే భోజనం చేయగా, మిగిలిన విద్యార్థులను పస్తులు ఉంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★Wanted Experience (M&F) Local & Kerala Teachers for Primary Hindi, English higher section Hindi Good Salary for fluent English, ELOHIM SCHOOL, Kommala, Wgl. 9390112329, 7702026999.

NTW-318919

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.

NTW-318953

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
JANGAON
9182777565

గొంతు కోసి ఆపై.. పట్టాలపై వేసి..

కాజీపేటలో వ్యక్తి దారుణ హత్య...

కాజీపేట, జూన్ 9 : వడ్డేపల్లి చెరువు సమీపంలో ఓ వ్యక్తిని గొంతు కోసి ఆపై.. మృతదేహాన్ని రైలు పట్టాలపై వేశారు. కాజీపేట జీఆర్పీ ఎస్సై మోహినుద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం.. కాజీపేట టౌన్ రైల్వే స్టేషన్- కోమటిపల్లి రైల్వే స్టేషన్ల మధ్యలో పట్టాలపై మృతదేహం ఉన్నట్లు శనివారం అర్ధరాత్రి తర్వాత రైల్వే అధికారుల నుంచి సమాచారం వచ్చింది. ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించామని, సుమారు 40-45 ఏళ్ల మధ్య వయసున్న వ్యక్తిని గొంతు కోసి పట్టాలపై వేశారన్నారు. జీఆర్పీలో అనుమానాస్పద మృతి కేసు నమోదు చేశామన్నారు. మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదని, అతడి ఎడమ చేతిపై చెట్టు బొమ్మతో పచ్చబొట్టు ఉందన్నారు. మృతదేహానికి పంచనామా నిర్వహించి వరంగల్ ఎంజీఎం దవాఖాన మార్చురీలో భద్రపరిచామన్నారు. ఎవరైనా సంబంధికులుంటే 8712658609లో సంప్రదించాలని కోరారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

నెక్కొండ, జూన్ 9: అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి చెందిన ఘటన మండలకేంద్రంలో జరిగింది. ఎస్సై మహేందర్ కథనం ప్రకారం.. నెక్కొండలోని ఎస్టీ కాలనీలో తురక వెంకటేశ్వర్లు అనే తాపీమేస్త్రీ వద్ద ఎండీ మీరా(45), ఆమె భర్త అరాఫత్ అలీ కొంతకాలంగా సుతారి పని చేస్తున్నారు. శనివారం రాత్రి భార్యాభర్తలు భవనంపై నిద్రించారు. రాత్రి వేళ ఇద్దరి మధ్య చిన్న గొడవ జరుగగా.. వెంకటేశ్వర్లుతోపాటు కూలీలు వచ్చి వారికి సర్దిచెప్పి వెళ్లారు. ఆదివారం ఉదయం 6గంటల సమయంలో వెంకటేశ్వర్లు భార్య లక్ష్మీదేవి భవనంపైకి వెళ్లి నిద్రలేపే ప్రయత్నం చేయగా.. మీరా మృతి చెంది ఉంది. ఆమె భర్త అక్కడ కనిపించలేదు. మృతురాలి శరీరంపై ఎలాంటి గాయాలు లేవని, తాపీమేస్త్రీ ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పరీక్ష కేంద్రం వద్ద తనిఖీ చేస్తున్న ఆర్డీవో వెంకన్న

హాల్ టికెట్ నంబర్‌ను వెతుక్కుంటున్న అభ్యర్థి, పరీక్ష హాల్‌లోకి పంపిస్తున్న పోలీసులు

ప్రశాంతంగా గ్రూప్-1 ప్రిలిమ్స్

- పరీక్ష రాసిన 2,949 మంది అభ్యర్థులు
- జిల్లా వ్యాప్తంగా 79.77 హాజరు శాతం నమోదు
- పర్యవేక్షించిన కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా
- నిమిషం ఆలస్యంతో పరీక్ష రాయలేకపోయిన పలువురు అభ్యర్థులు

జనగామలోని పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, జూన్ 9 : టీఎస్‌పీఎస్సీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమ్స్ ప్రశాంతంగా ముగిసింది. జిల్లాలోని 14 పరీక్ష కేంద్రాల్లో నిర్వహించిన పరీక్షకు మొత్తం 3,697 మంది అభ్యర్థులు హాజరుకావాల్సి ఉండగా, వీరిలో 2,949 మంది హాజరైనట్లు జిల్లా నోడల్ అధికారి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ తెలిపారు. అభ్యర్థుల హాజరు శాతం 79.77 నమోదైనట్లు పేర్కొన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాల నిఘాలో ప్రశ్న పత్రాలను ఓపెన్ చేయడంతోపాటు పరీక్ష ముగిసిన తర్వాత ఓఎంఆర్ షీట్ జవాబు పత్రాలను ప్యాకింగ్ చేసి సీల్ వేసినట్లు పేర్కొన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తుతో 144సెక్షన్‌ను అమలు చేశామన్నారు. ఉదయం 9గంటల నుంచి అభ్యర్థులను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించారు. అధికారులు ముందుగా ప్రకటించినట్లుగానే 10గంటల వరకు పరీక్ష కేంద్రం ప్రధాన గేట్లను మూసివేశారు. జిల్లా కేంద్రంలోని రైల్వేస్టేషన్ రోడ్డు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రంతోపాటు పలు సెంటర్లకు నిమిషం ఆలస్యంగా వచ్చిన పలువురు అభ్యర్థులను అధికారులు లోపలికి అనుమతించలేదు. దీంతో తీవ్ర నిరాశతో వారు ఇంటి ముఖంపట్టారు. ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా వెస్ట్‌జోన్ డీసీపీ సీతారాం నేతృత్వంలో పోలీసులు పకడ్బందీగా బందోబస్తు నిర్వహించారు. కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా జిల్లా కేంద్రంలోని సెయింట్‌పాల్స్, ధర్మకంచ ప్రభుత్వ కోఎడ్యుకేషన్ జూనియర్ కళాశాలలోని పరీక్ష కేంద్రాలను పరిశీలించారు.

పరీక్షకు హాజరైన ప్రభుత్వ ఉద్యోగ దంపతులు

జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమ్స్‌కు ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగ దంపతులు హాజరయ్యారు. అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్న చీటూరు నర్సింహులుతోపాటు జిల్లా కలెక్టరేట్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా విధుల్లో ఉన్న ఆయన సతీమణి బోనగిరి లక్ష్మి పరీక్ష రాశారు. వృత్తిపరంగా ప్రభుత్వ యంత్రాంగంలో గ్రూప్-1 అధికారులకు ఉన్న ప్రాధాన్యం, సమాజానికి మరింత సేవ చేసే అవకాశం దక్కుతుందనే సంకల్పంతో వీరు ఎగ్జామ్ రాశారు. కొంత కాలంగా వీరు ప్రిలిమ్స్ పరీక్షకు సన్నద్ధమవుతుండడం విశేషం.

పరీక్షకు హాజరైన చీటూరు నర్సింహులు, లక్ష్మి దంపతులు

ఎగ్జామ్ హాల్‌కు పరిగెడుతున్న అభ్యర్థి

నిమిషం లేటుగా రావడంతో పరీక్ష కేంద్రంలోకి అనుమతి లభించక నిరాశతో వెళ్తున్న అభ్యర్థులు

మృతురాలి కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

మృతుల కుటుంబాలకు రాజయ్య పరామర్శ

చిల్పూరు, జూన్ 9 : వివిధ కారణాలతో మృతి చెందిన వారి కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఆదివారం పరామర్శించారు. మండల కేంద్రంలోని దళితవాడకు చెందిన తుఫాన్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు గోవిందు ప్రవీణ్ తల్లి గోవిందు ప్రమీల, గోవిందు ఉప్పలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. వీరి చిత్రపటాల వద్ద మాజీ ఎమ్మెల్యే రాజయ్య నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. మరోవైపు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన గాదె రాజయ్య, అనారోగ్యంతో బాధపడుతున్న గాదె మంజులను పరామర్శించారు. మాజీ సర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్, నలిమెల కుమారస్వామి, గాదె లింగయ్య, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మాచర్ల స్వామి, ప్రమోద్, గోవిందు ప్రవీణ్ పాల్గొన్నారు.

బడిబాట ర్యాలీలో ఉపాధ్యాయులు

పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలి

పాలకుర్తి, జూన్ 9 : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని, తల్లిదండ్రులు ఆలోచించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపాలని ఉన్నత పాఠశాల హెచ్ఎం జత్రత, ఎంపీపీఎస్ హెచ్ఎం రాజిరెడ్డి కోరారు. ఆదివారం మండలంలోని చెన్నూరులో బడిబాట ర్యాలీ నిర్వహించారు. ఉపాధ్యాయులు ఇంటింటికీ వెళ్లి చిన్నారుల తల్లిదండ్రులతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన బోధన లభిస్తుందని, అనుభజ్ఞులైన ఉపాధ్యాయులతో బోధన ఉంటుందని వారు వివరించారు. ఉచితంగా పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ ఇస్తారని తెలిపారు. ప్రైవేట్ స్కూళ్లకు వెళితే వేలాది రూపాయల ఫీజుల భారం ఉంటుందని, ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పిస్తే తల్లిదండ్రులకు భారం పడదన్నారు. కార్యక్రమంలో మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకుడు గంట రవీందర్, ఎంపీటీసీ పుస్కూరి కళింగరావు, నోడల్ ఆఫీసర్ పోతుగంటి నర్సయ్య, మాజీ ఎంపీపీ కారుపోతుల శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ కారుపోతుల వెంకటయ్య, నాజర్, చింతకాయ శోభ, ఉపాధ్యాయులు శ్యాం సుందర్‌రావు, కవిత, శ్రీనివాస్, సాహె సుల్తానా, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

జఫర్‌గఢ్‌లో కర పత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై పోరాటం

నేడు కలెక్టరేట్ ఎదుట ధర్నా

జఫర్‌గఢ్, జూన్ 9 : భవన నిర్మాణరంగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సంఘం నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో చలో కలెక్టరేట్ కరపత్రాలను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ రంగ కార్మిక సంఘం మండలాధ్యక్షుడు సముద్రాల ఎల్లయ్య మాట్లాడుతూ 50 ఏళ్లు నిండిన భవన నిర్మాణ కార్మికులకు నెలకు రూ.5 వేలు పెన్షన్ అందించాలన్నారు. ప్రమాదవశాత్తు మృతి చెందితే రూ.15 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం సోమవారం కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు వివరించారు. దీనికి ఆయా గ్రామాల్లోని భవన నిర్మాణ కార్మికులు కలెక్టరేట్ కార్యాలయం వరకు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు నర్సింహరాములు, రామస్వామి, మండల నాయకులు శోభన్‌బాబు, రామ్మూర్తి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలి

రఘునాథపల్లి : సమస్యల పరిష్కారం కోసం కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొమ్మగల్ల కృష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికుల హక్కుల పరిరక్షణకు ఈ నెల 10న జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి మండలంలోని అన్ని రంగాల కార్మికులు హాజరుకావాలని ఆయన కోరారు.

ఆర్ఎంపీల దీక్షలో మాట్లాడుతున్న పల్లా సుందరరాంరెడ్డి

ఆర్ఎంపీల దీక్షలకు బీఆర్ఎస్ సంఘీభావం

దేవరుప్పుల, జూన్ 9 : రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలతో అభద్రతాభావంతో ఉన్న ఆర్ఎంపీ. పీఎంపీలు తమ డిమాండ్ల సాధనకు కలెక్టరేట్ ఎదుట నిరవధిక దీక్షలు చేస్తున్న నేపథ్యంలో ఆదివారం బీఆర్ఎస్ జిల్లా, మండల నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా నాయకుడు పల్లా సుందరరాంరెడ్డి మాట్లాడుతూ నేటికీ గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సౌకర్యాలు కరువైన వేళ ఆర్ఎంపీ, పీఎంపీలే రాత్రింబవళ్లు పేదలకు వైద్య సేవలందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం వారిని చేరదీసి, శిక్షణనిచ్చి అర్హత పత్రాలు అందిస్తే పేదలకు మరింతగా వైద్య సేవ లందిస్తారన్నారు. ఇలాంటి వారిపై వేటు వేస్తే గ్రామీణ పేవలకు వైద్య సౌకర్యాలు కరువవుతాయని ఆయన అన్నారు. ఆర్ఎంపీల వృత్తి పట్ల సానుకూలంగా స్పందించి వారి సేవలు వినియోగించుకోవాలని కోరారు.

దీక్షలో నాయకులు ఏల సుందర్, గొడుగు మల్లికార్జున్, కొండాజీ, మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు గడ్డం రాజు, నాయకులు వంగ అర్జున్, సోమరాజ్ తదితరులు పాల్గొన్నారు.



నర్మెటలో పూర్వ విద్యార్థులతో ఉపాధ్యాయులు

చిన్నపెండ్యాలలో నిర్వహించిన సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నర్మెట, జూన్ 9 : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1998-99లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం స్థానిక వినాయక గార్డెన్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా నాడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సమావేశానికి ఆహ్వానించి సత్కరించారు. నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఒకరికొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాటి హెచ్ఎం సుదర్శన్‌రావు, ఉపాధ్యాయులు మల్లాడి ఉపేందర్‌రెడ్డి, ఎండీ ఖలీల్ హైమాద్, పూర్వ విద్యార్థులు చెప్యాల మహిపాల్‌రెడ్డి, బానోత్ శ్రీనివాస్, ప్రజ్ఞపురం రమేశ్, గుర్రాల కరుణాకర్, సంతోష్, మల్లేశ్, రాజయ్య, ప్రతిభ, స్వప్న, శ్రీలత, చంద్రకళ, పద్మ, సిందూజ, కొమురెల్లి, నగేశ్, రామకృష్ణ, రాజమణి, కుమార్ పాల్గొన్నారు.

చిల్పూరులో..

చిల్పూరు : మండలంలోని చిన్నపెండ్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1996-97లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా కీర్తి భిక్షపతి, తాళ్లపల్లి అంజనేయులు, నాగరాజు, రాజ్‌కుమార్, చిర్ర రాజు, తాళ్లపల్లి రామ్, వంగా రంగు, రామగుండం శ్యామ్, నాగవెల్లి మహేందర్ నేతృత్వంలో కార్యక్రమం నిర్వహించారు. నాడు చదువుకునే రోజుల్లోని తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.

పాఠాలు బోధించిన గురువులు పాపిరెడ్డి, తిరుపతిరెడ్డి, వెంగల్‌రెడ్డి, వేణు, ఆనంద్, మహేంద్రచారి, లక్ష్మీప్రసన్న, మల్లారెడ్డిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజు, కవిత, మంజుల, రమాదేవి, అనురాధ, సరిత, పద్మ, రాజిరెడ్డి, పాషా, రాజు, రామ్‌లక్ష్మణ్, రమేశ్‌నాయక్, కిశోర్, మహేందర్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

దేశంలో తగ్గిన మోదీ చరిష్మా

స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్, జూన్9 : ఎన్‌డీఏ కూటమి బలపడిందని, దేశంలో మోదీ చరిష్మా తగ్గిందని, చంద్రబాబునాయుడు, నితీశ్ కుమార్‌లు తమ మనసు మార్చుకుంటే కేంద్రప్రభుత్వం గందరగోళంలో పడుతుందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం స్టేషన్‌ఘన్‌పూర్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మిత్రపక్షాలతో ఏర్పడిన కేంద్ర ప్రభుత్వంలో ఎప్పుడైనా, ఏమైనా జరగవచ్చని అన్నారు. మోదీ తన పదేళ్ల పాలనలో మహిళలు, దళితులు, ముస్లింలు, మైనార్టీలపై దాడులు జరిగాయన్నారు. ఇప్పటికైనా మోదీ దాడులు ఆపకపోతే పార్టీ మరింత దెబ్బతింటుందన్నారు. బీజేపీకి ప్రజల అభిమానం తగ్గిందనడానికి ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల ఫలితాలే నిదర్శనమన్నారు. దేశంలో రాముడు అంటే అందరికి ఒక భక్తి ఉందని, కాని మోదీ రాముడి పేరుతో రాజకీయం చేస్తున్నాడని, ఇది ఆ రాముడికి కూడా నచ్చలేదన్నారు. యూపీలోని ఫైజాబాద్‌లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ ఓడిపోయిందన్నారు. ప్రజల గుండెల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పదిలంగా ఉందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు శిరీష్‌రెడ్డి, జిల్లా నాయకులు నరేందర్‌రెడ్డి, బెలిది వెంకన్న, బూర్ల శంకర్, మాజీ సర్పంచ్‌లు పోగుల సారంగపాణి, మామిడాల లింగారెడ్డి, మాజీ ఎంపీటీసీ బూర్ల శంకర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భిక్షపతి పాల్గొన్నారు.

విద్యార్థి జేఏసీ రాష్ట్ర కన్వీనర్‌గా సుధాకర్

మేడారపు సుధాకర్

పాలకుర్తి, జూన్ 9: తెలంగాణ విద్యార్థి జేఏసీ రాష్ట్ర కన్వీనర్‌గా పాలకుర్తికి చెందిన డాక్టర్ మేడారపు సుధాకర్‌ను నియమించారు. ఈ మేరకు తెలంగాణ విద్యార్థి నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర చైర్మన్ కోటూరి మానవతారాయ్ ఆదివారం సుధాకర్‌కు నియామక పత్రం అందజేశారు. 2016 విద్యార్థి నిరుద్యోగ జేఏసీ పాదయాత్రలో కీలక భూమిక పోషించిన మేడారపు సుధాకర్ విద్యార్థులు, నిరుద్యోగ సమస్యలపై ఉద్యమించారని మానవతారాయ్ తెలిపారు. సుధాకర్ కృషికి గుర్తింపుగానే తెలంగాణ విద్యార్థి జేఏసీ రాష్ట్ర కన్వీనర్‌గా నియమిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర నాయకులు పట్ల నాగరాజు, తాళ్లపల్లి నరేశ్, దుర్గం, వినోద్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు సర్టిఫికెట్ల పరిశీలన

జనగామ చౌరస్తా, జూన్ 9 : ప్రభుత్వ ఉపాధ్యాయుల పదోన్నతి ప్రక్రియలో భాగంగా సోమవారం(నేడు) ఉదయం 11గంటలకు తెలుగు, హిందీ, ఉర్దూ పండిట్‌లతోపాటు వ్యాయామ ఉపాధ్యాయుల ఒరిజినల్ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ నిర్వహించనున్నారు. ఈ మేరకు జిల్లా విద్యాశాఖాధికారి కే రాము ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అర్హులైన ఉపాధ్యాయులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తోపాటు రెండు సెట్ల జిరాక్స్ పత్రాలతో జిల్లా కేంద్రంలోని ప్రెస్టన్ ఎయిడెడ్ పాఠశాలలో వెరిఫికేషన్‌కు హాజరుకావాలని ఆయన సూచించారు.

నేడు కలెక్టరేట్‌లో 'ప్రజావాణి'

జనగామ చౌరస్తా, జూన్ 9 : పార్లమెంట్ ఎన్నికల కోడ్ ముగిసిన నేపథ్యంలో కలెక్టరేట్‌లో సోమవారం ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు 'ప్రజావాణి' నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన వివరాలను ఆదివారం కలెక్టర్ రిజ్వాన్ బా షా ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణిలో అర్జీలు సమర్పించాలని ఆయన సూచించారు.

వ్యాల్యుయేషన్ నిధులు విడుదల చేయాలి

ధర్మేంద్రకు వినతి పత్రం ఇస్తున్న మోడల్ కళాశాల అధ్యాపకులు

జఫర్‌గఢ్, జూన్ 9 : ఇంటర్మీడియట్ వార్షిక, సప్లిమెంటరీ పరీక్షలకు సంబంధించి వ్యాల్యుయేషన్ నిధులను వెం